తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
10 అక్టోబర్ 2025
సంపుటి 52
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460
Epaper : WWW.tharangalu.comEpa

ఎడిటర్ : రత్నం నారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం....
హైదరాబాద్
శుక్రవారం
10 అక్టోబర్ 2025
సంపుటి 52
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## స్థానిక ఎన్నికలకు తెలంగాణ హైకోర్టు బ్రేక్..
# బీసీ రిజర్వేషన్ల జీవోపై స్టే


- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- హైకోర్టులో పిటిషన్లు దాఖలు
- రెండ్రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు
- జీవో అమలును నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు
- నిలిచిపోయిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు ఆరంభంలోనే బ్రేక్ పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.9 అమలును నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నిన్న విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్‌పై ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవోను సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న న్యాయస్థానం, జీవో అమలును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం సమర్పించే కౌంటర్‌పై అభ్యంతరాలు తెలిపేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో శుక్రవారం నుంచి స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఎన్నికల భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. తదుపరి విచారణలో వెలువడే న్యాయస్థానం తీర్పుపైనే ఎన్నికల ప్రక్రియ ఆధారపడి ఉంటుంది.

## బీసీలకు 42 % రిజర్వేషన్లపై సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి
- బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా




తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరపున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. మరోవైపు, జీవో-9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీసీ సంఘాలు మాత్రం ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తూ, రిజర్వేషన్ల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నాయి.

## నల్గొండలో దారుణం..
### ప్రేమ పేరుతో విద్యార్థినిపై అత్యాచారం.. రక్తస్రావంతో మృతి

- ప్రేమ పేరుతో నమ్మించి అత్యాచారానికి పాల్పడిన యువకుడు
- ప్రధాన నిందితుడు కృష్ణ, అతడి స్నేహితుడు మధు అరెస్ట్
- సోషల్ మీడియా ద్వారా పరిచయమై పక్కా ప్లాన్‌తో ఘాతుకం

06

## కుమారుడు చూస్తుండగానే ఉరి వేసుకున్న తల్లి

- అనారోగ్యం కారణంగా తల్లిని కాపాడుకోలేక పోయిన 13 ఏళ్ల బాలుడు
- కొడుకు అనారోగ్యం, కుటుంబ సమస్యల కారణంగా కఠిన నిర్ణయం
- పెద్ద కొడుకును బజారుకు పంపించి సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకున్న తల్లి

06

## వ్యాపారిని కిడ్నాప్ చేసి.. రూ.10 కోట్ల డిమాండ్

- హైదరాబాద్‌లో వ్యాపారి కిడ్నాప్
- తుపాకీతో బెదిరించి ఫ్లాట్‌లో నిర్బంధించిన దుండగులు
- భార్యకు చాకచక్యంగా తన లొకేషన్‌ను షేర్ చేసిన బాధితుడు
- సమాచారం అందుకుని వల పన్నిన మధురానగర్ పోలీసులు
- ముగ్గురు నిందితుల అరెస్ట్, మరో ఇద్దరి కోసం గాలింపు
- ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ

06

## ఆరు గ్యారెంటీల లాగే, 42% బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా - హరీశ్ రావు

స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్న హరీశ్ రావు

ఆరు గ్యారెంటీల లాగే బీసీలను మోసం చేసే ప్రయత్నమని విమర్శ

చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ వేదికగా పోరాడాలని రేవంత్ కు సవాల్

కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్

ఢిల్లీ పోరాటంలో కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమని ప్రకటన

6

## స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్.. గెలిస్తేనే పలుకుబడి - బండి సంజయ్

- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్న బండి సంజయ్
- తనకు గ్రూపులు లేవని వెల్లడి
- రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను వెల్లడిస్తుందన్న సంజయ్



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి" అని స్పష్టం చేశారు. స్థానిక ...

06

## 'చలో బస్‌భవన్' ఉద్రిక్తం..
### కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ కీలక నేతల గృహనిర్బంధం

- బస్సు చార్జీల పెంపునకు నిరసనగా బీఆర్ఎస్ 'చలో బస్‌భవన్' పిలుపు
- కార్యక్రమాన్ని భగ్నం చేసిన పోలీసులు
- కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతల హౌస్ అరెస్ట్
- పలువురు మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతల ముందస్తు అరెస్టులు
- బస్‌భవన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత, భారీగా బారికేడ్లు
- నిరసనకారులు రాకుండా పటిష్టమైన పోలీసుల బందోబస్తు



తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : హైదరాబాద్ నగరంలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును నిరసిస్తూ భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గురువారం తలపెట్టిన 'చలో బస్‌భవన్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు భారీ ఎత్తున మోహరించి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహా పలువురు కీలక నేతలను గృహనిర్బంధం చేశారు. దీంతో నిరసన కార్యక్రమం ప్రారంభం కాకముందే ఉద్రిక్త వాతావరణం నెలకొంది.....

06

## అపార్ట్మెంట్ రెండో అంతస్తులో భారీ కొండచిలువ..



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : బాచుపల్లిలోని రెడ్డీస్ ల్యాబ్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్ లో భారీ కొండచిలువ కనిపించింది. రెండో అంతస్తులోని గదిలోకి దూరిన ఈ కొండచిలువను చూసి భయాందోళనలకు గురైన అపార్ట్మెంట్ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. స్నేక్ సొసైటీ సభ్యులకు ఫోన్ చేయడంతో వారు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ భారీ కొండచిలువను జాగ్రత్తగా పట్టుకున్నారు. అయితే, ఆ కొండచిలువ అపార్ట్మెంట్ రెండో అంతస్తు వరకు ఎలా చేరిందనేది అంతుపట్టడంలేదని పోలీసులు, స్నేక్ సొసైటీ సభ్యులు చెబుతున్నారు. దీనిపై విచారణ జరుపుతామని పోలీసులు వివరించారు.

## కల్తీ దగ్గు మందు కల్లోలం..
### 22కి చేరిన చిన్నారుల మరణాలు

- మధ్యప్రదేశ్‌లో కల్తీ దగ్గు మందుతో తీవ్ర విషాదం
- మృతుల సంఖ్య 22కి చేరినట్లు అధికారిక ప్రకటన
- సిరప్‌లో విషపూరిత డైథిలిన్ గ్లైకాల్ గుర్తింపు
- తమిళనాడుకు చెందిన ఫార్మా కంపెనీ యజమాని అరెస్ట్
- అధికారులపై వేటు వేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం



తరంగాలు న్యూస్/డెస్క్ అక్టోబర్ 09 : మధ్యప్రదేశ్‌లోని ఛింద్వాడా జిల్లాలో కల్తీ దగ్గు మందు సృష్టిస్తున్న విషాదం అంతకంతకూ పెరుగుతోంది. తాజాగా మరో చిన్నారి చనిపోయాడు. దీంతో మృతుల సంఖ్య 22కు చేరింది. ఖాజ్రీ అంటు గ్రామానికి చెందిన అయిదేళ్ల మయాంక్ సూర్యవంశీ, నాగ్‌పూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. కిడ్నీలు పూర్తిగా విఫలం కావడమే మృతికి కారణమని వైద్యులు తెలిపారు.

మిగతా 6 లో ..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు



ఖానాపురం, అక్టోబర్ 09, తరంగాలు : ఖానాపురం మండలంలోని రామలింగయ్య పల్లి గ్రామానికి చెందిన పరిటాల రత్తమ్మ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన రత్తమ్మను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు గురువారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖానాపూర్ మండలం రాగంపేట గ్రామానికి చెందిన నూనె వెంకన్న రిటైర్డ్ (వీఆర్వో) కుమారుడు డాక్టర్ బాలకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నూనె వెంకన్నను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ఖానాపూరం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షం రెడ్డి తండ్రి నర్సి రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా బాధితున్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలస రమేష్, పోడుపు గంటి మధు, చాగంటి వెంకటేశ్వర్లు, బూర సుమన్, ప్రముఖ పాత్రికేయులు బుడిగే మల్లేష్, గుగులోతు కిషన్ నాయక్, వల్లభనేని కిరణ్ పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఉపాధ్యాయులు బోధన ప్రమాణాలు పాటించాలి
- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ





వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09, తరంగాలు : పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజాతైజ సూచించారు. గురువారం వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద కేజీబీవీ పాఠశాల, కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ల్యాబర్తి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా సృజన్ తేజ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులందరూ త్రిబుల్ ఐటీ లో సీటు వచ్చేలా విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ప్రణాళిక బద్దలు చదవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లల సామర్థ్యాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని, ఉన్నత పాఠశాలలో ఐఎఫ్బి ప్యానెల్ ద్వారా ఆన్లైన్ పాఠాలు బోధించాలని, ఖాన్ అకాడమీ ద్వారా ఆన్లైన్ తరగతులు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారం పిల్లలకు వడ్డించాలని , ఎఫ్ ఏ 1, ఎఫ్ ఎ 2 మార్కులను త్వరగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఎస్ ఎ 1 ఎగ్జామ్స్ కు పిల్లలందరిని సన్నాద్ధం చేయాలని, ఎస్ ఎల్ ఎన్, లిప్ ప్రోగ్రాం ద్వారా తరగతిలో వెనుకబడిన పిల్లలను గుర్తించి తగిన సామర్థ్యాలు పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. వికసిత్ భారత్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే కొత్తపల్లి, ఎంపీపీస్ లేబర్తి పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క సామర్థ్యములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి లు, తదితరుల పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 09, తరంగాలు : స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసంచేస్తున్నదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మాయ మాటలు చెప్పి గతంలో బిసిలను మోసం చేసి గద్దెనెక్కింది ఈ కాంగ్రెస్.ఇప్పుడు కూడా అదే మోసంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో లబ్దిపొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారు వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి,అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలి.ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని,వారి చేతుల్లో ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.

# కలిసొచ్చే శక్తులతో బలమున్న స్థానాల్లో బరిలో ఉంటాం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 09, (తరంగాలు) : స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం కు బలం ఉన్న స్థానాల్లో మాతో కలిసి వచ్చే శక్తులతో కలిసి పోటీ చేస్తామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్య లు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని సాగరం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నల్ల బెట్ల కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సోమయ్య మాట్లాడుతూ ఈనాడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండేది కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా మాత్రమే అన్నారు. పేద ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బిడ్డలను గెలిపిస్తే ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని అధికారులను నిలదీసి సమస్యపై పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. ప్రజలు ఆలోచించి ఇలాంటి ప్రబోలాలకు లోబడకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్న పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజానికానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య, మూడిక కొమురయ్య ,నల్లబిట్ల రమేష్, పిడుగు యాకన్న, బాణాల రవి, కానబోయిన సాయిలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 09, తరంగాలు : మహబూబాబాద్ నియోజకవర్గ కేసముద్రం మండల కేంద్రంలో లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవటంతో నేడు ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు మీ పవిత్రమైన ఓటు కారు గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్, పార్టీ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దుబ్బాక ఎంకన్న, మాజీ మండల అధ్యక్షుడు మోడం రవీందర్ గౌడ్, ముత్యాల శివకుమార్ పిచ్చయ్య, రడం శీను, కుమార్, తార్ సింగ్, వంగాల అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరాగారి ప్రితం ను కలిసిన వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



హైదరాబాద్, అక్టోబర్ 09, తరంగాలు : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం లో టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్ అండ్ తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరా గారి ప్రితం ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి పోషాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి కాంధిక ఎల్లస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరా గారి ప్రితం కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## పోలీసు నిర్బంధాలు బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త కాదు

### - మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



తరంగాలు / మెదక్, అక్టోబర్ 09 : పోలీసు నిర్బంధాలు బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త కాదని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో బస్‌భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు తన ఇంటి ముందు భారీగా పోలీసులను ప్రభుత్వం మోహరించడం పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన చార్జీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా బస్సు భవన్ కు వెళ్లి ఒక వినతి పత్రం ఇద్దామని పార్టీ పిలుపునిచ్చిందని, చార్జీలను వెనక్కి తీసుకోవాలని కోరాలని అనుకున్నాం. 10 సంవత్సరాలలో కేసిఆర్ ప్రభుత్వంలో బస్సు చార్జీలు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలకి బస్సు చార్జీలు పెంచడంపై మండిపడ్డారు. ఫ్రీ బస్సు అంటూనే బస్సు చార్జీలు పెంచడం సామాన్య ప్రజల పై భారం పడుతుందని అన్నారు. చలో బస్ భవన్ కు వెళ్లనియ్యకుండా ఆపడం కోసం ఇంతమంది పోలీసులను నాయకుల ఇంటి ముందుకు పంపారని మండిపడ్డారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను వెనక్కి తీసుకొనే దాకా నిరసన తెలుపుతూనే ఉంటామని, ఇలాంటి పోలీసు నిర్బంధాలు తముకు, బిఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని స్పష్టం చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెనక్కి తీసుకోవాలని బస్ భవన్ కు వెళ్లి వినతి పత్రం అందజేస్తాం అంటే వెళ్లకుండా పొద్దున్నే నాయకుల ఇంటి ముందు పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడమేన ప్రజాపాలన అని ప్రశ్నించారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

## - మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట అక్టోబర్ 09 తరంగాలు : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై గురువారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చకుండా మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల లాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల డ్రామా ఆడిందని ఆరోపించారు 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటుపడిందా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని కలసి రావడానికి బి.ఆర్.ఎస్ పార్టీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోను లబ్ధి పొందాలని చేసిన కుట్రలు పటాపంచలు అయ్యాయని 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రేవంత్ రెడ్డి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించలేదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించేందుకు చట్టబద్ధత కోసం కేంద్రాన్ని పట్టు పట్టాల్సిన రేవంత్ రెడ్డి తెలివిగా దాన్ని పక్కదోవ పట్టించాడని బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశాడని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని మీకు మీ కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల పెంపు విషయంపై ఢిల్లీలో కొట్లాడాలని పార్లమెంటులో చట్టం చేయించి షెడ్యూల్ 9 చేర్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిలపక్షాలను భాగ్యస్వాములను చేయాలని ఢిల్లీ వేదికగా యుద్ధభేరి మోగించండి ఉద్యమ పార్టీగా బి.ఆర్.ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతేత్తుతుందని ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఎప్పటికైనా సిద్ధంగా ఉన్నామని పెద్ది సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. న్యాయస్థానంలో నిలబడని జీవో తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి బీసీలను వెన్నుపోటు పొడిచారని అందుకే ఎన్నికల ముంగిట బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం కోర్టు ఆపిందన్నారు కాంగ్రెస్ పార్టీ తనపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ఎదుర్కోనలేక ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుందని బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు.

# బీసీ రిజర్వేషన్స్ జీవో హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




హైదరాబాద్, అక్టోబర్ 09, తరంగాలు బీసీ రిజర్వేషన్స్ పెంపుదల జీవోను హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం,దురదృష్టకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. చట్టసభలతో పాటుగా విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతున్నదన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన "ఆపరేషన్ సక్సెస్,పేషంట్ డెడ్" అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉ ందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా బీసీల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే కుట్ర,కాంక్షతోనే కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉ పయోగించుకున్నదని చెప్పారు. అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి బీసీలను దగా చేశారని,ఆగం చేస్తున్నారని, బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. కులగణన సందర్భంగా జనాభాను 25లక్షలు తక్కువ చేసి చూపి బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చంపేసిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు. బీసీలకు మంచి జరగాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్, బీజేపీలకు ఉన్నట్టయితే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతో పాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు. ఢిల్లీలో చేయాల్సింది ఇక్కడ చేయి మసిబూసి మారేడు కాయ చేయడం తగదన్నారు. పార్లమెంట్ సమావేశాలలో "ఓట్ చోర్"పై నెల రోజుల పాటు విలువైన సమయాన్ని వృధా చేశారని,కనీస ప్రస్తావన కూడా తేలేదని, వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ బీసీల వ్యతిరేక వైఖరిని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి 100మంది,అది నాయకత్వం వహిస్తున్న ఇండియా కూటమికి 300 మందికిపైగా ఎంపీలు ఉన్నారని, రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకుపోయి ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, సునాయాసంగా పాస్ అవుతదని వివరించారు. బీసీ బిడ్డలంతా ఏకతాటిపైకి వస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు తప్పదని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శుభప్రద పటేల్, కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలం గౌడ్ చొరవతో కొంపల్లి చెరువు సుందరీకరణ, దూలపల్లికి బీటీ రోడ్డు మంజూరు



తరంగాలు / కుత్బుల్లాపూర్, అక్టోబర్ 09 : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చొరవ చూపారు. స్థానిక సమస్యలను నేరుగా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి, ఊర చెరువు సుందరీకరణ, అత్యవసరం అయిన దూలపల్లి బీటీ రోడ్డు మంజూరుకు కృషి చేసి విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఈఎన్సీ (ఇంజినీర్-ఇన్-చీఫ్) నర్సింహా రెడ్డి, ఎస్ఈ (సూపరింటెండెంట్ ఇంజినీర్) వెంకటేశ్వర్‌లను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణ ప్రాధాన్యతను వారికి వివరించారు. అంతేకాకుండా దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఇండస్ట్రియల్ ఏరియా వరకు రోడ్డు మార్గం అత్యంత అధ్వానంగా మారి, గుంతలతో నిండిపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కీలకమైన ప్రాంతానికి తక్షణమే బీటీ రోడ్డు మంజూరు చేయాలని అధికారులను కోరారు. శ్రీశైలం గౌడ్ వినతిపై డిప్యూటీ ఈఎన్సీ నర్సింహా రెడ్డి, ఎస్ఈ వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. ఈ రెండు కీలక పనులకు సంబంధించిన నిధుల మంజూరు విషయంలో తక్షణ సహకారం అందిస్తామని, పనులను వేగవంతం చేస్తామని మాజీ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వచ్చినందుకు కూన శ్రీశైలం గౌడ్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల కష్టాలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ చొరవ పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ పాల్గొన్నారు.

# దాతల సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

## - రూ. 11,500 అందజేసిన మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్



పర్వతగిరి, అక్టోబర్ 09, తరంగాలు : మృతుని కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ పరామర్శించి, దాతల సహకారంతో వారికి ఆర్థిక సహాయం అందజేశారు. పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది వడ్డే కుమారస్వామి (వాటర్ మెన్ అండ్ ఎలక్ట్రీషన్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, దాతల సహకారంతో వచ్చిన 11,500 రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తో పాటు బైరి ఎల్లయ్య, దాడి సదానందం, చందసాని అశోక్, గుర్రాల సదానందం, శ్రీరాముల శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ నాయకులు...




తరంగాలు, అక్టోబర్ 9, చెన్నారావుపేట : ఎమ్మెల్యే దొంతి ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు కాంతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మండల కార్యదర్శి చేవ్వ వెంకన్న నాయకులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ కుండే కుమార స్వామి మెంతుల రమేష్ నారాయణ రెడ్డి ఎల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట, అక్టోబర్9, తరంగాలు : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం చెన్నారావుపేట మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాధవరెడ్డి తల్లి చిత్రపటానికి నివాళులర్పించి, ఎమ్మెల్యేను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి, నర్సంపేట పి.ఎ.సి.ఎస్. చైర్మన్ బొబ్బల రమణరెడ్డి, చెన్నారావుపేట మండల యువ నాయకులు వట్టె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



తరంగాలు, అక్టోబర్ 9, నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణం కమలాపురం యూత్ నాయకులు గూడెపు రంజిత్ - తేజస్వీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బి. జె .వై .ఎం. జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బి. జె. వై. ఎం .నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్,కిసరి సాంబరాజు, బి. జె. వై. ఎం. జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు మరియుతదితరులుపాల్గొన్నారు

# శేరి మహబూబ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

## - మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



తరంగాలు / మెదక్, అక్టోబర్ 09 : శేరి మహబూబ్ కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటామని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఆమె గురువారం నాగ్సన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుడి భార్య రేష్మా, వారి పిల్లలను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. అధైర్యపడొద్దు అండగా ఉ ంటామని భరోసాను కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు సోములు, సామెల్, మాధవ రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే బాధాకరం

## - బీసీ యువజన సంఘం మునుగోడు నియోజవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 09 : స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 పై కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు హైకోర్టును ఆశ్రయించడం, దాని ఫలితంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ వర్గాల ఆత్మాభిమానం, సామాజిక న్యాయాన్ని దెబ్బతీసే చర్య అని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ అన్నారు. బీసీలు కోరినవి ఎలాంటి కరుణ కోరికలు కావు, ఇవి రాజ్యాంగబద్ధమైన హక్కులు. రాష్ట్ర అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చి తీసుకొచ్చిన జీవోపై స్టే ఇవ్వడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటు అని అన్నారు. 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు ఇవ్వగలిగే ప్రభుత్వం, రాష్ట్ర జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో తప్పేంటి? ఇది సామాజిక న్యాయానికి ప్రతిబింబం, దీనిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పును పునరాలోచించాలని, బీసీ వర్గాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, న్యాయ వ్యవస్థను కోరుతూ, ఈ విషయంలో బీసీ సంఘాలు, సంస్థలు ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తుర్కపల్లిలో గంజాయి పట్టివేత, ఇద్దరు అరెస్ట్



తరంగాలు / తుర్కపల్లి, అక్టోబర్ 09 : అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. తుర్కపల్లి ఎస్ఐ మహమ్మద్ తకియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం... తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండాకు చెందిన మడావత్ చరణ్, గూగులోతు తరుణ్ లు ఒడిశా రాష్ట్రంకు చెందిన కాగేష్ అనే వ్యక్తి వద్ద నుంచి రైలు ద్వారా గంజాయిని సేకరించి, దానిని ఇక్కడ విక్రయిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్, యాదాద్రి ఏసీపీ పి. శ్రీనివాస్ నాయుడు పర్యవేక్షణలో విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ములకలపల్లి గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో టీ ఎస్ -08-యూ బి - 6841 నంబర్ గల టాటా ఏస్ వాహనాన్ని తనిఖీ చేయగా నిందితుల నుంచి సుమారు 1.460 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రవాణాకు ఉపయోగించిన టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

# బీఆర్ఎస్‌వి సిగ్గులేని వ్యాఖ్యలు

- అంత ప్రేమున్నపుడు కేసు విచారణలో ఇంప్లీడ్ ఎందుకు అవ్వలేదు
- బీ.సీ ల గురించి బీఆర్ఎస్ మాట్లాడడం హాస్యాస్పదం
- బురద రాజకీయాలు మానకుంటే తగిన గుణపాఠం తప్పదు
- యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అండ్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 09, తరంగాలు : దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు ఎంత శాతమో వారికంత అనే నినాదాన్ని నిజం చేసేలా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై బీ.ఆర్.ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గు చేటని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్, మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ భాగంగా ఇచ్చిన హామిని నెరవేర్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలను చట్టాలకు లోబడి చేస్తున్నప్పటికి అటు కేంద్రంలో ఉన్న బీజేపీ , ఇటు రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్‌లు కుటట్రలు చేస్తూ అన్ని విధాలుగా అడ్డుకుంటూనే ఉన్నారని ఆయన మండిపడ్డారు. బీసీ రీజర్వేషన్లు అమలు చేసేందుకు రాజ్యాంగంలోని అన్ని నిబంధనలను అనుసరిస్తూ కుల గణన చేయడమే గాక ఏక సభ్య కమీషన్‌ను నియమించిన విషయాన్ని ఈ సంధర్భంగా యాకాంతం గుర్తు చేశారు. అనంతరం బిల్లు అమలుకు ఆర్డీనెన్స్ తీసుకువచ్చి గవర్నర్ వద్దకు పంపితే న్యాయ సలహా నెపంతో బిల్లు రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడుస్తున్నా నేటికి తేల్చకుండా నాన్చుతున్నప్పటికి ఏనాడ్కైనా బీఆర్ఎస్ నిరసన తెలిపిన సంధర్భాలు ఉన్నాయా...? అని యాకాంతం ప్రశ్నించారు. ఆర్డీనెన్స్ ఆలస్యం అవుతుండడంతో హై కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు జీవో నంబర్ 9 తీసుకువచ్చి ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తున్న క్రమంలో జీవోకు విరుద్ధంగా కోర్టులో పిటీషన్లు దాఖలాయ్యాయని వీటి విచారణలో అన్ని పార్టీలు ఇంప్లీడ్ అవ్వాలని అధికార పార్టీ నుండి, బీసీ సంఘాల నేతల నుండి విజ్ఞప్తి చేసినా కనీసం ఒక్కరు కూడా బీఆర్ఎస్ నుండి గాని బీజేపీ నుండి ఇంప్లీడ్ కాకుండా ఉన్నప్పుడే బీసీల పట్ల మీ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని యాకాంతం ఎద్దేవా చేశారు. బీసీలను అణిచివేసిన పార్టీ ఇవాళ బీసీలకు న్యాయం చేసేలా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముందుకు సాగుతుంటే ఓర్వలేక తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్‌ను చూసి మురిసి పోతూ రాక్షసానందం పొందుతూ బీసీ ప్రజల ఆవేదనను ఆనందంగా అనుభవిస్తున్నట్లు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలిక అనందాలకు పొంగిపోతున్న బీజేపీ , బీఆర్ఎస్‌లు ఏనాటికైనా బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమేనని అపుడు ఈ రెండు పార్టీలు రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని యాకాంతం హెచ్చరించారు.

# ఆర్టిఐ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించినందుకు జిల్లాకు అరుదైన అవార్డు

## - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




తరంగాలు / మెదక్, అక్టోబర్ 09: సమాచార హక్కు చట్టం వారోత్సవాలు హైదరాబాదు లోని రవీంద్రభారతిలో గురువారం ఘనంగా జరిగాయి. బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్ బెస్ట్ పిఐఓ, బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు. అందులో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ద్వితీయ అవార్డు ను అందుకున్నారు. ఆర్.టి.ఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పెండింగ్ లేకుండా వ్యవహారిస్తున్నందుకు బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపీక అయిన సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు ను అందజేశారు. మెదక్ జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వం గా ఉందని పలువురు అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆర్టిఐ దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని ఈ సందర్భంగా

# మాజీ కౌన్సిలర్ అయితారం నర్సింలు అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



తరంగాలు / మెదక్, అక్టోబర్ 09 : మెదక్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అయితరం నర్సింలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గురువారం మెదక్ పట్టణంలో అయితారం నర్సింలు అంత్యక్రియల్లో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యంతో అయితారం నర్సింలు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, నాయకులు కండెల సాయిలు, ఏనుగుల రాజు, నర్సింలు, కసాపురం మధు, కిరణ్, భువన్ తదితరులు ఉన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమిస్తాం

## - లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి



తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 9: 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమిస్తామని లాయర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి అన్నారు. తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర కార్యాలయం లో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు లో జరిగినటువంటి విచారణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని, అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి జీవో 09 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దీనిపై అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు స్టే విధించడం చాలా విచారకరమైనటువంటి విషయమన్నారు. బీసీలకు నోటి కాడికి వచ్చిన అన్నాన్ని లాక్కున్నట్లే అవుతుంది, అయినప్పటికీ ఇప్పుడు ఇచ్చింది తాత్కాలిక స్టే మాత్రమే, పూర్తి విచారణలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలియజేస్తున్నామన్నారు. హైకోర్టు స్టే విధించడం పైన బీసీలు ఏమాత్రం అధైర్యపడవద్దని, ప్రతి ఒక్క బీసీ సోదరుడు దీన్ని చాలెంజిగా స్వీకరించి రోడ్లపై ఉద్యమాలు నిర్మించినప్పుడు పూర్తి విచారణలో బీసీలకు 42% రిజర్వేషన్లు లభించే అవకాశం ఉందని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వం మరొకసారి చిత్తశుద్ధిని చాటుకుంటూ కోర్టు కోరిన గడువులోపు బీసీల పూర్తి సమాచారాన్ని కోర్టుకు అందజేసి ప్రభుత్వ జీవో అమలు కోసం కృషి చేయాలని తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీల లాగే, 42% బీసీ రిజర్వేషన్లు కూడా ఓ డ్రామా

## – హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. ఈ పరిణామంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. బీసీలకు రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోందని, బీసీలను మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని ధ్వజమెత్తారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎత్తుగడలు వేస్తోందని, వారి కుట్రలు ఇప్పుడు పటాపంచలయ్యాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టినట్లే, ఇప్పుడు 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో మరో డ్రామాకు తెరతీశారని హరీశ్ రావు ఆరోపించారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, 22 నెలలుగా ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గల్లీలో డ్రామాలు సృష్టిస్తున్నారు తప్ప, అసలు పోరాటం చేయాల్సిన ఢిల్లీలో మౌనంగా ఉన్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే, దానికి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, ఆ దిశగా రేవంత్ రెడ్డి ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ఆయన ప్రశ్నించారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యం చేసేందుకే ప్రభుత్వం తూతూమంత్రంగా జీవో ఇచ్చి చేతులు దులుపుకుందని హరీశ్ రావు ఆరోపించారు. "55 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం ఏనాడూ చిత్తశుద్ధితో పనిచేయలేదు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బీసీలపై కపట ప్రేమ చూపిస్తోంది. మీకు నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటే, మీ జాతీయ నాయకులతో కలిసి ఢిల్లీలో పోరాటం చేయండి. పార్లమెంటులో ఈ అంశంపై చట్టం చేయించి, దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్పించండి. అప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుంది" అని ఆయన సవాల్ విసిరారు. బీసీల హక్కుల కోసం ఢిల్లీ వేదికగా చేసే పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయాలని



హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆపి, బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని హరీశ్ రావు హితవు పలికారు.

# స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్..

## గెలిస్తేనే పలుకుబడి - బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి.. సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు.

అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, "గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు" అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. "దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది" అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడు-సార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

# నల్గొండలో దారుణం.. ప్రేమ పేరుతో విద్యార్థినిపై అత్యాచారం.. రక్తస్రావంతో మృతి

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : ప్రేమ పేరుతో ఇంటర్ విద్యార్థినిని నమ్మించి, అత్యాచారానికి పాల్పడి ఆమె మృతికి కారణమైన దారుణ ఘటన నల్గొండలో వెలుగుచూసింది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన స్నేహితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం నల్గొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని రోజూ ఆటోలో కాలేజీకి వెళ్లేది. అదే గ్రామంలో మూడు నెలల క్రితం ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసిన గడ్డం కృష్ణ అనే యువకుడు ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా నిత్యం చాటింగ్ చేస్తూ, ప్రేమ పేరుతో ఆమెను మభ్యపెట్టాడు. ఈ నెల 7వ తేదీన బాలిక రోజూలాగే ఆటోలో కాలేజీకి బయలుదేరింది. ఉదయం 8:30 గంటల సమయంలో డీఈవో ఆఫీసు చౌరస్తా వద్దకు ఆటో చేరుకోగానే పథకం ప్రకారం బైక్‌పై అక్కడ వేచి ఉన్న కృష్ణ ఆమెను ఆటో నుంచి దింపాడు. తన బైక్‌పై తీసుకెళ్తే గ్రామస్థులు ఎవరైనా గుర్తుపడతారనే ఉద్దేశంతో తన స్నేహితుడైన ఆటో డ్రైవర్ బచ్చలకూరి మధు వాహనంలో బాలికను ఎక్కించాడు. మధు ఆమెను షంషూనగర్‌లోని కృష్ణ అద్దెకు ఉంటున్న గది వద్దకు తీసుకెళ్లాడు. అనంతరం కృష్ణ ఆ గదికి చేరుకుని బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు.



ఈ క్రమంలో తీవ్ర రక్తస్రావం కావడంతో విద్యార్థిని అపస్మారక స్థితిలోకి వెళ్లి, అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. భయపడిపోయిన కృష్ణ, గదికి తాళం వేసి పరారయ్యాడు. జరిగిన విషయాన్ని అతడు ఓ తెలిసిన వ్యక్తికి చెప్పడంతో ఈ సమాచారం బాలిక తల్లిదండ్రులకు, పోలీసులకు చేరింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అదే రోజు సాయంత్రం కృష్ణ పోలీసులకు లొంగిపోగా, అతడి స్నేహితుడు మధును కూడా అదుపులోకి తీసుకున్నారు. మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినందుకు గడ్డం కృష్ణపై బీఎన్ఎస్ సెక్షన్ 65(1), పోక్సో చట్టంలోని సెక్షన్లు 5, 6, హత్యకు సంబంధించి బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేశారు. అతడికి సహకరించిన మధుపై బీఎన్ఎస్ సెక్షన్ 107 కింద కేసు నమోదు చేసి, ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు.

# కుమారుడు చూస్తుండగానే ఉరి వేసుకున్న తల్లి

## - హైదరాబాద్ లో కంటతడి పెట్టిస్తున్న ఘటన..

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : హైదరాబాద్ లోని ఎల్బీనగర్ లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుమారుడి కళ్లెదుటే ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడింది. సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని చనిపోయింది. అనారోగ్యం కారణంగా కన్నతల్లిని కాపాడుకోలేక నిస్సహాయంగా రోదించాడా బాలుడు. వివరాల్లోకి వెళితే.. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన సుధ(42), నర్సింహ దంపతులు బతుకుదెరువు కోసం 15 ఏళ్ల క్రితం హైదరాబాద్ కు వచ్చారు. నాలుగేళ్లుగా వనస్థలిపురం సమీపంలోని మారుతీనగర్‌లో ఓ పెంట్ హౌస్‌లో అద్దెకు ఉంటున్నారు. ఈ దంపతులకు 18, 13 సంవత్సరాల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు బాల్యం నుంచే మధు-మేహంతో బాధపడుతున్నాడు. భవన నిర్మాణ మేస్త్రీగా పనిచేస్తున్న నర్సింహ మద్యానికి బానిసకావడంతో సుధ ఇళ్లల్లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. డబ్బులేక చిన్న కుమారుడికి వైద్యం చేయించలేకపోతున్నానంటూ సుధ తరచూ పక్కింటి వాళ్ల ముందు వాపోయేది. ఇటీవల పెద్దకొడుకు పక్కింట్లో ఇనుపరాడ్డు చోరీ చేయగా ఆ



యజమాని మందలించాడు. ఈ గొడవతో మనస్తాపానికి గురైన సుధ.. మంగళవారం రాత్రి పెద్ద కుమారుడిని బజారుకు పంపించింది. ఇంట్లోనే ఉన్న చిన్న కుమారుడు చూస్తుండగానే సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరేసుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడు తల్లిని కాపాడుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. ఈలోగా బజారు నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు.. చుట్టుపక్కల వారిని పిలిచి తల్లిని కిందకి దింపి వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించాడు. అయితే, అప్పటికే ఊపిరిఆడక సుధ మరణించిందని వైద్యులు తెలిపారు.

# వ్యాపారిని కిడ్నాప్ చేసి.. రూ.10 కోట్ల డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్, అక్టోబర్ 09 : హైదరాబాద్‌లో ఓ వ్యాపారి కిడ్నాప్ ఉదంతం తీవ్ర కలకలం రేపింది. రూ.10 కోట్ల ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో ఓ వ్యాపారిని అపహరించిన దుండగులు, తుపాకీతో బెదిరించి ఓ ఫ్లాట్‌లో నిర్బంధించారు. అయితే, ఆపద సమయంలో బాధితుడు చూపిన సమయస్ఫూర్తి అతడి ప్రాణాలను కాపాడింది. తాను ఉన్న ప్రదేశం లొకేషన్‌ను చాకచక్యంగా తన భార్యకు పంపడంతో, ఆమె వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పక్కా ప్రణాళికతో కిడ్నాపర్లను పట్టుకుని వ్యాపారిని సురక్షితంగా విడిపించారు. పోలీసుల కథనం ప్రకారం బాచుపల్లికి చెందిన వ్యాపారి మనోజ్‌కుమార్ (44) ఈ నెల 6వ తేదీ సాయంత్రం వాకింగ్ చేస్తుండగా వెంకట్ స్వరూప్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి అతడిని కలిశాడు. మాటలతో నమ్మించి చర్చల పేరుతో ఎల్లారెడ్డిగూడలోని ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌కు తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లగానే అసలు స్వరూపం బయటపెట్టారు. ఫ్లాట్‌లో అప్పటికే ఉన్న మరికొందరు మనోజ్‌కుమార్‌పై దాడి చేసి, తుపాకులతో బెదిరించారు. తమకు ఇవ్వాల్సిన రూ.10 కోట్లు వెంటనే చెల్లించాలని, లేకపోతే ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. అనంతరం మనోజ్‌కుమార్‌తోనే అతడి భార్యకు ఫోన్ చేయించి, డబ్బు సిద్ధం చేసుకుని అమీర్‌పేట్ మైత్రీవనం వద్దకు తీసుకురావాలని చెప్పారు. ఈ క్రమంలోనే మనోజ్‌కుమార్ తెలివిగా వ్యవహరించి, తాను నిర్బంధంలో ఉన్న ఫ్లాట్ లొకేషన్‌ను రహస్యంగా తన భార్యకు వాట్సాప్‌లో షేర్ చేశాడు. అది చూసి ఆందోళనకు గురైన



ఆమె తక్షణమే డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. కిడ్నాపర్లు చెప్పిన ప్రదేశంలో డబ్బు ఇస్తున్నట్లుగా నమ్మించి వల పన్నారు. డబ్బు తీసుకోవడానికి అక్కడికి వచ్చిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల రాకను గమనించిన మరో ఇద్దరు అక్కడి నుంచి పరారయ్యారు. కిడ్నాపర్ల చెర నుంచి మనోజ్‌కుమార్‌ను పోలీసులు సురక్షితంగా కాపాడారు. పాత ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు నిందితుల్లో ఒకరు విచారణలో అంగీకరించినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

# 'చలో బస్‌భవన్' ఉద్రిక్తం..

## కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ కీలక నేతల గృహనిర్బంధం

మొదటిపేజీ తరువాయి..

పెంచిన బస్సు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరోధించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయాన్నే కేటీఆర్, కోకాపేటలోని హరీశ్‌రావు నివాసాల వద్దకు భారీగా చేరుకున్న పోలీసులు, వారిని ఇళ్ల నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. వీరితో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కూడా వారి నివాసాలకే పరిమితం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా కూడా పోలీసులు బీఆర్ఎస్ నేతలను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అనేక మంది మాజీ కార్పొరేటర్లు, మేయర్లు, ఇతర స్థానిక నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి సమీప పోలీస్ స్టేషన్లకు తరలించారు. మరోవైపు బీఆర్ఎస్ నిరసన పిలుపు నేపథ్యంలో బస్‌భవన్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 500 మంది సిబ్బందిని మోహరించి, బస్‌భవన్‌కు వెళ్లే అన్ని మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. పోలీసుల చర్యలతో బీఆర్ఎస్ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి ఆరంభంలోనే ఆటంకం ఎదురైంది.

# కల్తీ దగ్గు మందు కల్లోలం..

## 22కి చేరిన చిన్నారుల మరణాలు

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడుకు చెందిన శ్రీశన్ ఫార్మాస్యూటికల్స్ తయారు చేసిన 'కోల్డ్రిఫ్' అనే దగ్గు మందు తాగడం వల్లే మయాంక్ మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ సిరప్‌లో ప్రమాదకరమైన పారిశ్రామిక రసాయనం డైథిలిన్ గ్లైకాల్ (డీఈజీ) ఉన్నట్లు తేలింది. ఇది కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీసి, ప్రాణాలను హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### ఈ దారుణ ఘటనపై సిట్ ఏర్పాటు

ఈ దారుణ ఘటనపై మధ్యప్రదేశ్ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. శ్రీశన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందరాజన్‌ను చెన్నైలో అరెస్ట్ చేశారు. కాంచీపురంలోని మందుల తయారీ యూనిట్‌ను సీజ్ చేశారు. నిందితుడిని ఛింద్వాడాకు తరలించి విచారించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

### మధ్యప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు

ఈ ఘటనతో అప్రమత్తమైన మధ్యప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసింది. రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ఛింద్వాడా చీఫ్ మెడికల్ ఆఫీసర్ నరేశ్ గొన్నాడెను కూడా విధుల నుంచి తొలగించారు. మరోవైపు, నిర్లక్ష్యం ఆరోపణలతో వైద్యుడు ప్రవీణ్ సోనీని అరెస్ట్ చేయగా, దీనిని నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆందోళనలకు పిలుపునిచ్చింది.

సాధారణ జలుబు, దగ్గుతో బాధపడుతున్న పిల్లలకు ఈ సిరప్‌ను సూచించినట్లు తెలుస్తోంది. అయితే, ల్యాబ్ పరీక్షల్లో డీఈజీతో పాటు పారాసెటమాల్, క్లోర్‌ఫెనిరమైన్ వంటి నిషేధిత రసాయనాలు కూడా ఉన్నట్లు తేలింది. నాలుగేళ్లలోపు పిల్లలకు ఇలాంటి మందులను నిషేధిస్తూ 2023లోనే కేంద్రం ఆదేశాలు జారీ చేసినా, వాటి అమలులో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.

### నాగ్‌పూర్ ఆసుపత్రుల్లో మరికొందరు చిన్నారులకు చికిత్స

ప్రస్తుతం నాగ్‌పూర్ ఆసుపత్రుల్లో మరికొందరు చిన్నారులు చికిత్స పొందుతుండగా, వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటన దేశంలో ఔషధ భద్రత, నియంత్రణ సంస్థల పనితీరుపై తీవ్ర చర్చకు దారితీసింది.

# నేడే నోబెల్ శాంతి బహుమతి ప్రకటన.. ఫలితంపై ముందే అంచనా వేసిన ట్రంప్

- ❖ ఏడు ప్రపంచ వివాదాలు పరిష్కరించానంటున్న ట్రంప్
- ❖ అయినా తనకు నోబెల్ శాంతి బహుమతి రాదని అనుమానం
- ❖ నన్ను పక్కనపెట్టేందుకు నోబెల్ కమిటీ కారణం వెతుకుతుందని వ్యాఖ్య
- ❖ ట్రంప్‌ను 'శాంతి అధ్యక్షుడు'గా అభివర్ణించిన వైట్ హౌస్
- ❖ భారత్-పాక్ మధ్య శాంతి నెలకొల్పింది తానేనని వాదన




తరంగాలు న్యూస్ / డెస్క్ : ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి ప్రకటనకు ఒక్క రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏడు ప్రపంచ స్థాయి వివాదాలను పరిష్కరించానని చెప్పుకుంటూనే, ఆ పురస్కారం తనకు దక్కకపోవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తనకు బహుమతి ఇవ్వకుండా ఉండేందుకు నార్వే నోబెల్ కమిటీ ఏదో ఒక కారణాన్ని వెతుకుతుందని ఆయన జోస్యం చెప్పారు. గురువారం వైట్ హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. "నాకు నోబెల్ బహుమతి వస్తుందో లేదో తెలియదు. మేం ఏడు యుద్ధాలను పరిష్కరించామని విదేశాంగ మంత్రి మార్కో రూబియో చెబుతారు. ఎనిమిదో వివాదం పరిష్కారానికి కూడా చాలా దగ్గరగా ఉన్నాం. రష్యా సమస్యను కూడా మేమే పరిష్కరిస్తామని భావిస్తున్నాను. చరిత్రలో ఏ నాయకుడూ ఇన్ని వివాదాలను పరిష్కరించి ఉండడు" అని ట్రంప్ అన్నారు. అయితే, నోబెల్ కమిటీ మాత్రం తనకు పురస్కారం ఇవ్వకపోవడానికి ఏదో ఒక కారణం వెతుకుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఇలా అనుమానాలు వ్యక్తం చేస్తుండగా, వైట్ హౌస్ మాత్రం ఆయన్ను 'ది పీస్ ప్రెసిడెంట్' (శాంతి అధ్యక్షుడు) అంటూ అభివర్ణిస్తూ ఒక చిత్రాన్ని పంచుకుంది. ఇది ట్రంప్ వ్యాఖ్యలకు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఇటీవల ఇజ్రాయెల్-హమాస్ మధ్య తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించినట్లు ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గతంలో భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న సైనిక సంక్షోభాన్ని కూడా తానే పరిష్కరించానని ట్రంప్ పలుమార్లు చెప్పుకున్నారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి సిఫార్సు చేసింది. అయితే, అమెరికా జోక్యం వల్లే కాల్పుల విరమణ జరిగిందన్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ డీజీఎంఓ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించామని, ఇందులో అమెరికా పాత్ర ఏమీ లేదని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. తనకంటే ముందు బరాక్ ఒబామాకు నోబెల్ బహుమతి రావడంపై పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్, ఈసారైనా తనకు ఆ పురస్కారం దక్కాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు.

# డిక్లెర్క్ మెరుపుదాడి...

## విశాఖలో టీమిండియాకు ఊహించని ఓటమి

- ❖ మహిళల ప్రపంచకప్‌లో భారత్‌పై దక్షిణాఫ్రికా గెలుపు
- ❖ 3 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమి
- ❖ విధ్వంసక ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన నాడిన్ డిక్లెర్క్
- ❖ కేవలం 54 బంతుల్లోనే 84 పరుగులు చేసిన డిక్లెర్క్
- ❖ రిచా ఘోష్ (94) అద్భుత పోరాటం వృథా
- ❖ ఉత్కంఠభరితంగా సాగిన విశాఖ మ్యాచ్



తరంగాలు న్యూస్ / డెస్క్ : మహిళల ప్రపంచకప్‌లో భాగంగా టీమిండియాతో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా మహిళల జట్టు 3 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఓటమి ఖాయ-ంమనుకున్న దశలో ఆల్‌రౌండర్ నాడిన్ డిక్లెర్క్ (54 బంతుల్లో 84 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 5 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి, ఒంటిచేత్తో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. భారత బ్యాటర్ రిచా ఘోష్ (94) వీరోచిత పోరాటం వృథా అయింది. విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా, భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. భారత జట్టుకు ఆశించిన ఆరంభం లభించలేదు. స్మృతి మంధాన (23) మినహా టాప్ ఆర్డర్ విఫలమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (9), జెమీమా రోడ్రిగ్స్ (0) నిరాశపరిచారు. ఒక దశలో 153 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును వికెట్ కీపర్ రిచా ఘోష్ ఆదుకుంది. కేవలం 77 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 94 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించింది. చివర్లో స్నేహ్ రాణా (33) వేగంగా ఆడటంతో టీమిండియా 49.5 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌట్ అయింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో క్లో ట్రయాన్ 3 వికెట్లు పడగొట్టింది. అనంతరం 252 పరుగుల లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా కూడా తడబడింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (70) ఒక ఎండ్‌లో నిలకడగా ఆడినప్పటికీ, మరోవైపు వికెట్లు పడుతూనే ఉన్నాయి. 142 పరుగులకే 6 వికెట్లు కోల్పోవడంతో భారత్ విజయం ఖాయమనిపించింది. కానీ ఈ దశలో క్రీజులోకి వచ్చిన నాడిన్ డిక్లెర్క్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి, బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడింది. క్లో ట్రయాన్ (49)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పిన డిక్లెర్క్, ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడి మరో 7 బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్ చెరో రెండు వికెట్లు తీశారు.

# మనిషిలా కంప్యూటర్ ను వాడేసే కొత్త ఏఐ.. గూగుల్ డీప్‌మైండ్ సంచలనం..!

## మనిషిలా కంప్యూటర్‌ను ఆపరేట్ చేసే జెమిని 2.5 కంప్యూటర్ యూజ్ మోడల్

- గూగుల్ డీప్‌మైండ్ నుంచి ప్రపంచవ్యాప్తంగా విడుదల
- క్లిక్ చేయడం, టైప్ చేయడం, షాపింగ్ వంటి పనులు చేసే ఏఐ ఏజెంట్లు
- ఇతర మోడల్స్ కన్నా వేగం, కచ్చితత్వంలో మెరుగైన ప్రదర్శన
- డెవలపర్ల కోసం గూగుల్ ఏఐ స్టూడియోలో ప్రివ్యూగా అందుబాటులో
- దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు పటిష్టమైన భద్రతా ఫీచర్లు



తరంగాలు న్యూస్ / డెస్క్ : టెక్నాలజీ ప్రపంచంలో గూగుల్ మరో సంచలనం సృష్టించింది. మనుషుల్లాగే కంప్యూటర్ స్క్రీన్‌ను చూసి, మౌస్‌తో క్లిక్ చేస్తూ, కీబోర్డ్‌తో టైప్ చేస్తూ పనులు చక్కబెట్టే సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడల్‌ను తీసుకొచ్చింది. 'జెమిని 2.5 కంప్యూటర్ యూజ్' పేరుతో విడుదలైన ఈ టెక్నాలజీ, ఏఐ ఏజెంట్ల సామర్థ్యాన్ని కొత్త శిఖరాలకు చేర్చనుంది. గూగుల్ డీప్‌మైండ్ అభివృద్ధి చేసిన ఈ మోడల్, జెమిని 2.5 ప్రోలోని విజువల్, రీజనింగ్ సామర్థ్యాలను ఆధారంగా చేసుకుని పనిచేస్తుంది. వినియోగదారుల ఆదేశాలను అర్థం చేసుకుని, కంప్యూటర్ యూజర్ ఇంటర్‌ఫేస్ ను విశ్లేషిస్తుంది. ఉదాహరణకు, 'ఒక వెబ్‌సైట్‌లో ఫలానా వస్తువు కొనండి' అని చెబితే చాలు, అదే బ్రౌజర్‌ను ఓపెన్ చేసి, వస్తువును కార్ట్ లో వేసి, చెక్‌అవుట్ ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఫారాలు నింపడం, డ్రాప్‌డౌన్ మెనూలను ఎంచుకోవడం వంటి పనులను కూడా ఇది సులభంగా చేయగలదు. ప్రస్తుతం ఈ మోడల్‌ను గూగుల్ ఏఐ స్టూడియో, వెర్టెక్స్ ఏఐ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా డెవలపర్లకు ప్రివ్యూగా అందుబాటులో ఉంచారు. ఆన్‌లైన్-మైండ్2వెబ్, వెబ్‌వాయేజర్ వంటి బెంచ్‌మార్క్ పరీక్షల్లో ఇది పోటీలో ఉన్న ఇతర ఏఐ మోడల్స్‌ను అధిగమించినట్లు గూగుల్ డీప్‌మైండ్ తెలిపింది. తక్కువ సమయంలో వేగంగా స్పందించడం (లో లేటెన్సీ) దీని ప్రత్యేకత అని, ఇది రియల్-టైమ్ అప్లికేషన్లకు ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు పేర్కొన్నారు. దీని ధర కూడా సాధారణ జెమిని 2.5 ప్రో మాదిరిగానే ఉండనుంది. ఏఐ ఏజెంట్లు కంప్యూటర్లను నియంత్రించడం వల్ల తలెత్తే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఈ మోడల్‌ను బాధ్యతాయుతంగా రూపొందించినట్లు గూగుల్ స్పష్టం చేసింది. దుర్వినియోగం, స్కామ్‌ల వంటి వాటిని నివారించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. ఈ టెక్నాలజీతో డెవలపర్లు పర్సనల్ అసిస్టెంట్లు, ఆటోమేటెడ్ వర్క్‌ఫ్లోలను మరింత మెరుగ్గా సృష్టించవచ్చని భావిస్తున్నారు. ఈ ఆవిష్కరణ ఏఐని మరింత సహజంగా, మానవ సహా-యకారిగా మార్చడంలో ఒక కీలక అడుగుగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# శత్రు డ్రోన్లను వెతికి వేటాడే... 'సాక్షమ్'

- శత్రు డ్రోన్ల వేటకు భారత సైన్యం కొత్త అస్త్రం
- 'సాక్షమ్' పేరుతో కౌంటర్ డ్రోన్ వ్యవస్థ కొనుగోలు
- పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూపకల్పన
- ఆపరేషన్ సిందూర్ తర్వాత కీలక నిర్ణయం
- 3000 మీటర్ల ఎత్తు వరకు గగనతలంలో పూర్తి రక్షణ
- ఏడాదిలోగా దళాలకు అందజేయాలని లక్ష్యం



తరంగాలు న్యూస్ / డెస్క్ : సరిహద్దుల్లో శత్రు దేశాల నుంచి డ్రోన్ల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యం కీలక చర్యలు చేపట్టింది. పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'సాక్షమ్' అనే అత్యాధునిక కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కొనుగోలు చేసే ప్రక్రియను ప్రారంభించింది. 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఈ వ్యవస్థను రూపొందించింది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన దాదాపు 400 డ్రోన్లను భారత భద్రతా దళాలు విజయవంతంగా నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, డ్రోన్లను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ అవసరాన్ని సైన్యం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే 'సాక్షమ్' కొనుగోలుకు ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఆమోదం తెలిపింది. రాబోయే ఏడాదిలోగా ఈ వ్యవస్థను అన్ని సైనిక క్షేత్రాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో సైన్యం కేవలం భూభాగంపైనే దృష్టి సారించేది. కానీ ఆధునిక యుద్ధ తంత్రంలో భాగంగా, భూమికి 3,000 మీటర్ల (10,000 అడుగుల) ఎత్తు వరకు ఉన్న గగనతలాన్ని కూడా 'వ్యూహాత్మక యుద్ధ క్షేత్రం' గా పరిగణిస్తున్నారు. ఈ ప్రాంతంలో శత్రు డ్రోన్లు, విమానాలను గుర్తించి, వాటిని నాశనం చేస్తూనే.. మన వైమానిక దళాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడటమే 'సాక్షమ్' ప్రధాన లక్ష్యమని రక్షణ శాఖ అధికారులు వివరించారు. 'సాక్షమ్' వ్యవస్థ ఒక మాడ్యులర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. ఇది శత్రు డ్రోన్లను నిజ సమయంలో గుర్తించడం, ట్రాక్ చేయడం, వాటిని నిర్వీర్యం చేయడం వంటి పనులను చేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ వ్యవస్థ, ముప్పును ముందుగానే పసిగట్టి కమాండర్లకు వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు సహకరిస్తుంది. సెన్సార్లు, సాఫ్ట్‌కిల్, హార్డ్‌కిల్ ఆయుధ వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తెచ్చి, గగనతలంలో పూర్తి స్థాయి భద్రతను అందిస్తుంది. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా వంటి ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల పాత్ర పెరిగిన తరుణంలో, భారత సైన్యం ఈ వ్యవస్థను సమకూర్చుకోవడం వ్యూహాత్మకంగా ఎంతో కీలకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


# చెల్లింపుల కోసం 'స్మార్ట్ పాడ్' తీసుకువచ్చిన ఫోన్‌పే

- స్మార్ట్‌పాడ్... చిన్న వ్యాపారుల కోసం ఫోన్‌పే కొత్త ఆవిష్కరణ
- ఒకే డివైజ్‌లో యూపీఐ, కార్డు చెల్లింపుల స్వీకరణకు అవకాశం
- స్మార్ట్‌స్పీకర్, పీఓఎస్ మెషిన్ ఫీచర్లతో రూపొందించిన హైబ్రిడ్ పరికరం
- ట్యాప్ అండ్ పే, చిప్ కార్డులకు సపోర్ట్.. పిన్ ఎంట్రీకి ప్రత్యేక కీప్యాడ్
- తక్కువ ఖర్చుతో డిజిటల్ చెల్లింపులు సులభతరం చేయడమే లక్ష్యం




తరంగాలు న్యూస్ / డెస్క్ : దేశంలోని చిన్న, మధ్య తరహా వ్యాపారుల డిజిటల్ చెల్లింపుల స్వీకరణలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చేందుకు ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ముందుకొచ్చింది. యూపీఐ సౌండ్‌బాక్స్‌తో పాటు కార్డు చెల్లింపులను కూడా స్వీకరించేలా ఒకే పరికరంలో రెండు సదుపాయాలను అందిస్తూ ఫోన్‌పే స్మార్ట్‌పాడ్‌ను ఆవిష్కరించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025 వేదికగా ఈ సరికొత్త హైబ్రిడ్ డివైజ్‌ను కంపెనీ పరిచయం చేసింది. ప్రస్తుతం చాలామంది వ్యాపారులు యూపీఐ చెల్లింపుల కోసం స్మార్ట్‌స్పీకర్లను వాడుతున్నారు. అయితే, కార్డు ద్వారా చెల్లించాలనుకునే కస్టమర్లు వచ్చినప్పుడు, పీఓఎస్ మెషిన్ లేకపోవడంతో వ్యాపారాన్ని కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా ఫోన్‌పే ఈ స్మార్ట్‌పాడ్‌ను రూపొందించింది. ఇది స్మార్ట్‌స్పీకర్, పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) పరికరాల కలయికగా పనిచేస్తుంది. తద్వారా వ్యాపారులు తక్కువ ఖర్చుతోనే అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను సులభంగా స్వీకరించవచ్చు. పూర్తిగా భారత్‌లోనే తయారైన ఈ పరికరం, వ్యాపారుల అవసరాలకు తగ్గట్టుగా రూపొందించబడింది. ఈ స్మార్ట్‌పాడ్ మాస్టర్‌కార్డ్, వీసా, రూపే, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని ప్రధాన నెట్‌వర్క్‌లకు చెందిన కార్డులను అంగీకరిస్తుంది. ఎన్‌ఎఫ్‌సీ (ట్యాప్ అండ్ పే), ఈఎంవీ చిప్ (డిప్ అండ్ పే) కార్డులతో చెల్లింపులు చేయవచ్చు. కస్టమర్లకు కనిపించేలా ఒక డిస్‌ప్లే, వ్యాపారి కోసం మరో డిస్‌ప్లే ఉండటం దీని ప్రత్యేకత. పిన్ ఎంటర్ చేయడానికి కీప్యాడ్, లావాదేవీల కోసం ఈ-రసీదుల వంటి అత్యాధునిక ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ఆవిష్కరణపై ఫోన్‌పే చీఫ్ బిజినెస్ ఆఫీసర్ (మర్చంట్ బిజినెస్) యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. "మా పాత స్మార్ట్‌స్పీకర్లు క్యూఆర్ కోడ్ చెల్లింపులను సులభతరం చేస్తే, ఈ స్మార్ట్‌పాడ్ ఒక అడుగు ముందుకేసి కార్డు చెల్లింపులను కూడా సాధ్యం చేస్తోంది. తక్కువ ఖర్చుతో అన్ని రకాల డిజిటల్ పేమెంట్స్‌ను స్వీకరించాలనుకునే చిన్న వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. దీనివల్ల వినియోగదారులు తమకు దగ్గర్లోని చిన్న దుకాణాల్లో కూడా కార్డులను వాడగలుగుతారు" అని వివరించారు. స్మార్ట్‌స్పీకర్ 2.0లోని సెలబ్రిటీ వాయిస్ కన్ఫర్మేషన్, 4జీ నెట్‌వర్క్, ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లు కూడా ఇందులో కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# రామ్‌చరణ్ 'పెద్ది' నుంచి క్రేజీ న్యూస్... ఆ పాట షూటింగ్ రేపే!




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, డైరెక్టర్ బుచ్చి బాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతం చిత్రీకరణ రేపటి నుంచి పూణెలో మొదలుకానుంది. ఈ పాటలో రామ్‌చరణ్‌తో కలిసి జాన్వీ కపూర్ స్టెప్పులేయనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్‌రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలోని ఈ పాటను మెలోడీ, ఎనర్జీ కలగలిసిన ట్యూన్‌తో డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తుండగా, చరణ్ గ్రేస్, జాన్వీతో ఆయన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్రబృందం భావిస్తోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో ఈ పాట కీలకంగా ఉండనుందని సమాచారం.

**ఇప్పటికే 60 శాతం సినిమా షూటింగ్ కంప్లీట్..**

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మొదటి భాగం ఎడిటింగ్ పనులు కూడా నవీన్ నూలి దాదాపు పూర్తి చేశారని ఫిల్మ్‌నగర్‌లో టాక్ నడుస్తోంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ లుక్‌లో కనిపించనున్నారు. పెరిగిన గడ్డం, మీసాలతో పాటు ముక్కు రింగ్‌తో ఆయన గెటప్ చాలా ప్రత్యేకంగా ఉండనుంది. ఈ సినిమాపై సినిమాటోగ్రాఫర్ రత్నవేలు మాట్లాడుతూ, "బుచ్చి బాబు రాసిన కథ అద్భుతంగా ఉంది. 'రంగస్థలం' నుంచి కొంత స్ఫూర్తి ఉన్నప్పటికీ, 'పెద్ది' కథ పూర్తిగా కొత్తది. ఇది ఏ సినిమాను పోలి ఉండదు. ఈ పాత్ర కోసం చరణ్ తన బాడీ లాంగ్వేజ్‌తో పాటు డైలాగ్ డెలివరీలో కూడా కొత్త యాసను ప్రయత్నిస్తున్నారు" అని అన్నారు. ఈ సినిమాలో శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# మహేశ్-రాజమౌళి సినిమా టైటిల్...

## 'అవతార్' డైరెక్టర్ చేతుల మీదుగా రివీల్..!

సూపర్ స్టార్ మహేశ్ బాబు, స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న పాన్-వరల్డ్ సినిమా గురించి ఒక సెన్సేషనల్ అప్డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు అత్యంత రహస్యంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్ ను హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు రాజమౌళి భారీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే... ప్రముఖ హాలీవుడ్ సినిమా 'అవతార్: ద ఫైర్ అండ్ యాష్' ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్ నెలలో భారత్ కు రానున్నారు. ఇదే సరైన సమయమని భావించిన రాజమౌళి, ఆయనతో తన సినిమా టైటిల్ ను అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జక్కన్న, ఇప్పుడు తన తర్వాతి సినిమా అప్డేట్ ను కూడా అదే స్థాయిలో ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. మరోవైపు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమాకు భారతీయ నగరం పేరు పెట్టడం ఏంటని కొందరు




ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వారణాసి నగరానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. కథకు కీలకమైన అంశం కావడంతోనే రాజమౌళి ఈ పేరును ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమాలో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కు వెళ్లిన స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# శృంగారంపై గతంలో ఇలియానా చేసిన వ్యాఖ్యలు... మళ్లీ వైరల్

ఒకప్పుడు తెలుగు తెరపై ప్రేక్షకులను ఉర్రూతలూగించిన స్టార్ హీరోయిన్ ఇలియానా, గతంలో చేసిన కొన్ని బోల్డ్ వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిట్‌నెస్, వ్యాయామం గురించి మాట్లాడుతూ ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రస్తుతం కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తున్న ఇలియానా, ఆ వ్యాఖ్యల ద్వారా మళ్లీ వార్తల్లో నిలిచారు. శరీరాకృతిని కాపాడుకోవడం కోసం ఎంతో కష్టపడాల్సి ఉంటుందని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం తప్పనిసరి అని ఇలియానా ఒక సందర్భంలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే, శృంగారం కూడా ఒక మంచి వ్యాయామంలా పనిచేస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. శృంగారంలో కూడా శరీరం బాగా అలసిపోతుందని, శ్రమతో కూడుకున్న ఏ పనైనా శరీరానికి మేలు చేస్తుందని ఆమె వివరించారు. అయితే, తన వ్యాఖ్యలను చాలామంది సరిగ్గా అర్థం చేసుకోలేకపోవచ్చని కూడా ఇలియానా అన్నారు. "చాలా మందిలో మెచ్యూరిటీ లోపించింది. నేను చెప్పిన విషయాన్ని పరిణతితో ఆలోచిస్తే సరిగ్గా అర్థం అవుతుంది. కానీ కొందరు దాన్ని తప్పుగా వ్యాఖ్యానిస్తారు" అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. నటిగా దక్షిణాదిలో అగ్రస్థానాన్ని అందుకున్న ఇలియానా, బాలీవుడ్‌కు వెళ్లిన తర్వాత ఇలాంటి బోల్డ్ కామెంట్స్‌తో తరచూ వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు.



# అనుకోకుండానే వచ్చా.. ఇక్కడే నిలిచా : నయనతార



లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. "అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి" అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో 'చంద్రముఖి' సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'మీసాల పిల్లా' పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.

# 'శివ' సినిమా, రామ్ గోపాల్ వర్మపై శేఖర్ కమ్ముల ఆసక్తికర వ్యాఖ్యలు

తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోయిన చిత్రం 'శివ'. నాగార్జున కథానాయకుడిగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ట్రెండ్‌సెట్టర్ మూవీ మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో, తనదైన సున్నితమైన చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు శేఖర్ కమ్ముల 'శివ' సినిమా తనపై చూపిన ప్రభావం గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. 'శివ' సినిమా చూశాకే సినిమాను ఎలా ఆలోచించాలో అర్థమైందని, అది తన దృష్టికోణాన్నే మార్చేసిందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, "ఆ సినిమా చూడకముందు రామ్ గోపాల్ వర్మ అనే పేరు నాకు తెలియదు. కానీ 'శివ' చూసిన తర్వాత సినిమా అంటే ఏంటో నాకు పూర్తిగా తెలిసింది. ఆ చిత్రం నాకు ఒక పాఠశాల లాంటిది" అని వ్యాఖ్యానించారు. ఒక దర్శకుడిగా తన శైలిపై కూడా ఆ సినిమా ప్రభావం ఎంతో ఉందని ఆయన తెలిపారు. వాస్తవికతకు దగ్గరగా ఉండే చిత్రాలను తెరకెక్కించే శేఖర్ కమ్ముల నుంచి ఈ ప్రశంసలు రావడం 'శివ' గొప్పతనాన్ని మరోసారి చాటిచెబుతోంది. 1989లో విడుదలైన 'శివ' తెలుగు సినీ పరిశ్రమలో ఒక సంచలనం. అప్పటివరకు ఉన్న మూస ధోరణులను పక్కనపెట్టి, సాంకేతికతలో, కథనంలో, నటీనటుల సహజ నటనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. కాలేజీ రాజకీయాల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామా, అప్పట్లో యువతను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు మళ్లీ థియేటర్లలోకి వస్తుండటంతో, నాటి ప్రభంజనాన్ని పెద్దతెరపై చూసేందుకు సినీ ప్రియులు, అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com